శ్రీ కోదండరామ శతకము

13464

శ్రీ

కోదండరామ శతకము.

(లఘుటీకాసహితము

రచయిత:

విద్వాన్ ఏ. కె. వరప్రసాదరాయకవి

స్వతంత్ర, నెల్లూరు.

[వెల 0-

ఓం

శ్రీ కోదండరామ శతకము.

(లఘుటీకాసహితము)

(మొదటికూర్పు 1000 ప్రతులు.)

1940

రచయిత:

విద్వాన్ ఏ. కె. వి. ప్రసాదరాయకవి

ప్రకటనాధికారములు గ్రంథకర్తవి.]

[వెల 0—2—6,

శ్రీ వేంకటేశాయనమః

విన్నపము

ఆంధ్ర సోదర సోదరీమణులారా!

నెల్లూరుమండల పాలకులచే సూళ్ళూరుపేటనుండి బుచ్చిరెడ్డిపాళెమునందలి యున్నత పాఠశాలాంధ్ర పండితుండనుగా మార్పంబడిననేను, పాలితధర్మము నిర్వర్తింపంగేవలమునాకు క్రొత్తదియగు నీ గ్రామమున వర్షర్తువునం బ్రవేశించితిని. వర్షాధిక్యమునే పెన్నానది పూర్ణగర్భయై పాఱుచుండుటచే, శకటము తిరుగంబడుటచే నాకు పాండిత్యభిక్షపెట్టిన యనేక కావ్యరత్నములు గంగపాలై యపశకునముగాఁ గాన్పించుటయేగాక గ్రామమునుజేరినవెనుకగూడ కించిచ్చాపల్యాది దైవకష్టములు గలుగుచుండెను. ఇచ్చట గ్రామమున కలంకారభూతమై యంబరచుంబిగోపురముతో విరాజిల్లుచున్న శ్రీ కోదండరామస్వామి వారి దేవాలయమునుజూచి మనశ్శాంతికై శుభమునకై యష్టోత్తరశతకందములను సంక్రాంతి సెలవులలో (జనవరి 1940) వ్రాసితిని. ఈదేవాలయము మహిమాన్వితమై శ్రీ పెద్దవారిచే స్థాపితమైయున్నది. కందములు చిన్నవిగావున భావదారిద్ర్యము తప్పకయుండును. రసజ్ఞులు మన్నింపుడు.

దీనియందు 'అజ్ఞాతకవి'యను పేరుతో నా విషయముద్ఘాటించిన శ్రీ యస్. సత్యప్రకాశరాయనికి నా కృతజ్ఞాంజలులు. వారు నాలోపములనుగప్పిరి. వారికి కేవలము నాపైగలప్రేమయే దీనికి కారణముగాని యన్యముకాదు.

ఆ॥ వె॥ పాడము నార్తి వలస మూలనుబడియున్న
చిలుముపట్టిపట్టి కలముఁబట్టి
రామనామశిలకు వ్రాసితి మెఱుఁగెక్క
తుఱుఁగలించుకె తఁ గఱుదుఁజూప.

బుచ్చిరెడ్డిపాలెము
25—3—40

విధేయుఁడు
ప. కె. వి. ప్రసాదరాయకవి

అజ్ఞాత కవి

కం॥ పదియాఱేండ్ల యీడునఁ
బదపడి కవినైనయట్టి ప్రౌఢుండ, గనునీ
వదయుంగన నజ్ఞాతుండ
నదయా! కోదండరామ! శశ్వద్ధామా.

(3 భా. 33 పద్యము)

కలము పట్టుట పదునాఱవయేఁట. రచనలలో చిఱుతతనము మాత్రము పరిమితమగుట మఱిపదునాఱేండ్లనుక. కవి షోడశవర్షములు విశాల ప్రపంచమున నజ్ఞాతవాసి. దుర్భరము! ఈ యజ్ఞాతకవిరాజునుగూర్చి కొన్ని వాక్యములు వ్రాయకుండఁజాలను.

ఈతనితో నా తొలుతటి పరిచయము చెన్నపురియందలి యెస్ప్లనేడు హోటలున. అతఁడిచ్చట నొకటిరెండేండ్లు భోజనము చేసెను. ఇతఁడు చెన్నపురి పచ్చయప్ప కళాశాలోన్నతపాఠశాలలో 1930 లో తాత్కాలిక పండితుఁడు. ఈతని విషయము నేనెఱుంగని దినములలో నితఁడు లాకాలేజీ విద్యార్థియనుకొనుచుండెడివాఁడను. ఇతఁడు ట్రాముబండిలో ట్రాము పాసుతోను, యూనివర్సిటీ లైబ్రరిలో పుస్తకములతోను తెలియనావఁ గాన్పించువాఁడు. అప్పటి యీతని వయస్సు 20 లేక 21.

ఆ కాలమున నీతనిపై యెక్కువ గౌరవాభిమానములుగలవారు నాఁటికే యేఁబదిదాటిన శ్రీయుతులు దివాన్‌బహద్దరు చీమలవాగుపల్లి రంగారెడ్డిగారు. వీరలు తొలుత కర్నూలు జిల్లాబోర్డు అధ్యక్షులుగనుండి యనంతరము చెన్నపురి యెండోమెంటు బోర్డుప్రెసిడెంటుగ 1930 మార్చినెలలో హెర్నియా వ్యాధిచే యెగ్మూరునందలి నర్సెస్‌హోమ్‌లో మరణించువఱకు పనిచేసిరి.

స్వతంత్రతాబుద్ధి యుద్యోగపంజరమున బంధింపఁబడినది. దురదృష్టము తాండవించినది,

శ్రీ రంగారెడ్డిగారి మరణానంతరము విరక్తులై వీరు యుద్యోగధర్మమున నెల్లూరుమండలమునను న్న భావుక గృహమున కొన్నిమాసములుగడపి యప్పటి నెల్లూరుజిల్లాబోర్డు అధ్యక్షులగు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి యౌదార్యగరిమచే 1930 జూలై నెలలో నాంధ్రపండితపదవిని సంపాదించిరి. శ్రీవారి ఋణమును దీర్చుకొనుట యెట్లని యిప్పటికి నీతఁడు పలుకుచు నేయుండును- ఇప్పుడీతఁడు నెల్లూరు మండలమున నేఁబదిరూప్యముల వేతనముపై పండితపదవిలోనున్నాఁడు-

ఈతని విషయములన్నియుఁ జెప్పుట కిటఁ దావులేదు. ప్రాయుకొలఁది కావ్యమువలె సాగుచుండును-

ఈతని రచనలు 16-వ యేట అనగా 1922 ప్రాంతమున ప్రారంభమై 1925 [illegible] లో [illegible] వరకు జరిగి, యనంతరము నిలిచి 1930 వఱకు నప్పుడప్పుడు గాన్పించి యనంతరము పూర్తిగ నారంభించినది- అధిక దారిద్ర్యములో, కుటుంబకష్టములలో, శరీరరుగ్మతలలో, దేశీయసంకుచితదృష్టిలో, నిరాడంబరగుణములో, సహజమూకీభావ స్వభావములో, కతిపయపత్రికల యసూయాగ్నిలో, పరులనాశ్రయింపని స్వతంత్రభావములో నీతని సారస్వతసేవ సాగించినది- కవి నేఁటికి నజ్ఞాతుఁడే! ఇతని తరువాత కలముపట్టినవారు నితనికంటె నన్నివిధముల నధికులగువారు పత్రికలమూలమున వన్నెకెక్కిరి- ఇతని హృదయగహ్వరమునుండి, చీల్చి కొనివచ్చిన హృదయనివేదనమే నేఁడు నీతని బాల్యకృతిలో నీతఁడు.

తే॥ గీ॥ ఇదియెయననేల మత్కృతులెల్లనకట!
నాదుగృహమున మూలుచున్నవి నిజంబు;
గొడ్డుపోయిన దేశంబొ! కూతుగమిని
కనెదునిర్ధని భాగ్యంబొ! కతమెఱుంగ,

అని వ్రాసిన పద్యమీతని యసహ్య మనశ్శల్యమును దెలుపుచున్నది- ఇద్దానిం బెకల్చి కీర్తికాంతావరణ మీతనిప్రాపుం బడయునదృష్ట మేరికో.

ఈతని రచన లనేకములు- నూటికి తొంబదిపాళ్ళు బాల్యప్రకృతులు- నాకు తెలిసినంతవఱకు నీతని ప్రథమకృతి 'హృదయనివేదనము'- ఈతండుతన 19-వ యేట యీ కృతిపై యీతనికిం దలిసిన యేకొలదిమందికవులో యగు శతావధాని దోమా వేంకటస్వామిగుప్త, శతావధాని కొమ్మూరి సంగమేశ్వరకవి, ఉమ్రలీషా, కవిరాజు మల్లాది విశ్వనాథశర్మ, ఆశుకవి శిఖామణి పోకల నరసింహరాయాదుల యభినందనపద్యములే శతాధికమైనవి- కృతి చూచిన 240 పద్యములు మాత్రముగలది- ఇది 13 యేండ్లను పూర్వము- అభిప్రాయముల నొసంగినకవులుసైత మీతనిమరచిరి గాని యీతని యీకృతి రత్నమాకృతినాంసుప్రకుం జూపలేదు- 'బాలచంద్రిక' అను 300 పద్యముల కృతిమతియొకటి చిన్నయసూరి నీతిచంద్రికను వ్రాసెను- అదిగద్యము- కథాన్వితము- ఇది పద్యము- అతులిత నీతిరత్నయుతము- ఇకందు నీతులనే విద్యార్థులకై శైలి మార్చిమార్చి వ్రాసెను- ఇవిగాక శ్రీ వేంకటేశ్వరశతకము, ప్రశ్నశతకము, ద్వాయి, చంద్రహాస (ఏకాంక నాటకము) అభిమన్యువధము (ఏకాంక నాటకము), అనేకచాటువులు, ఖండకావ్యములు, లేఖలు, వ్యాసావళులు వ్రాసెను- ఒక్కటియు ముద్రితమైన పాపమునంబోలేదు. ఇందు పేర్కొనంబడిన చంద్రహాస విద్యార్థినులచేతను, అభిమన్యువధము విద్యార్థులచేతను ఆత్మకూరు గ్రామమున 1935 మే నెలలో తాలూకా తహసిల్దారుగారు డి. శ్రీరాములునాయుడు గారి యధ్యక్షతను, మరల నా నాటకములే బాలికా బాలురచే ప్రత్యేకముగా 1936 మే నెలలో ప్రస్తుత కడపపుర కమీషనరు గారగు రాంజేంద్రరావు గారి యధ్యక్షతను ప్రదర్శింపంబడి మిక్కిలి ప్రశంసింపంబడినవి. ఈతని 'శివాజీ' గద్యచరిత్రము. సర్. యదునాథసర్కారు అను సుప్రసిద్ధ చరిత్రకారుండు వ్రాసిన దానిననుసరించి వ్రాయంబడిన సుమారాఱువందల పుటలుగల యుద్గ్రంథము. ఇట్టి గ్రంథ మాంధ్రమున లేదను లోపమీతండు తీర్చెను.

ఇతఁడు ' అభినవాంధ్ర కవీంద్ర జీవితములు ' వ్రాయ సాహసించిన మేధాశాలి అనేక రూప్యములనితఁడు తన పేదజీతమునుండియే యుత్తర ప్రత్యుత్తరములకు, నవసద్గ్రంథములకు, కరపత్రములకు వెచ్చించెను. ఆంధ్ర దేశమునందలి కవిపుంగవులు సానుభూతిఁజూపిరి. ప్రముఖు లాశీర్వదించిరి. ఆంధ్ర, త్రిలింగ, గృహలక్ష్మ్యాది పత్రికలు వీరి యాశయముల వెలువఱుచుట లో సాహాయ్యపడినవి. హైదరాబాదునందలి ప్రముఖులు శ్రీ సురవరము ప్రతాపరెడ్డి మొదలగువారు ప్రోత్సహించిరి. అయిననేమి; సంచారముచేయు నిదే, ధనము వెదజల్లందే కార్యము నెరవేరదు! విఘ్నములతో, దీనికై య యిన ఋణములతో నాయుగవభాగము కృషితో కార్యము నిలిచినది. ఇంతలో రత్నము వంటి మూడేండ్ల పుత్రుఁడాకస్మిక మరణమునకు లోనై దుఃఖమును జెందెను. ఒకప్పుడు నేను ప్రశ్నింపగా నితఁడు ' దినములు కలిసిరాలేదు. మిత్రులకు నాస్థితి యెట్లు తెలియును'. పట్టి బంగారుకూడ మట్టియగుచున్నది. ధనికుల నాశ్రయించిన యాచకుఁడనుకొనెదరేమో; ధనములేక సంచారమెట్లు? నన్ను ప్రోత్సాహపరచిన శ్రీ సురవరము ప్రతాపరెడ్డిగారు సోదరునివలె మెలఁగిన శ్రీ అద్దేపల్లి నాగగోపాలరావు, నమ్మిన యాంధ్ర కవులు తటస్థించినప్పుడేను చెప్పఁగలను.' అనుకొనిన కార్యము నెఱవేర్చుకొనలేని వ్యక్తియున్న నేమి? పోయిన నేమి' అని కించపడెను. అప్పటి యాతని ముఖవర్ణము జాలినిగొల్పునదిగా నుండెను.

కొందఱు వ్యక్తులు కొన్ని పత్రికలు నితని నిందించి యుండవచ్చును. అందుచే నితఁడు [illegible] పద్యభావములతో చెలరేఁగినాఁడు. అందలి కొన్ని పద్యముల నిటనుదాహరింతును

కం॥ జ్వాలాభీలానలపా
ళీలాలితరుచిని నార్పు లీలకు బాలుం
డాలరియగుచును శుష్కాత్మ
నాళిం గప్పఁగనెందు నడఁగునె కాంతుల్.

కం॥ ఎందో మ్రిందుపటంచును
మందుండై యొకఁడు నీమానసమ్మునఁ
కందుకముంగొని శిలపై
నిందితగతినైన వేఁడి నిగుడకయున్నే.

కం॥ భాస్కరుఁగప్పుటలన శ్రీ
యస్కరమే! సాగనేని యదిస్థిరమే! శో
భస్కర కాంత్యుదంచిత
భాస్కర కరకోటిఁగప్పు వలతులుగలరే

కం॥ కలుకడలేనివిగ, మహా
బలునను భయపడునవిగను స్వాయముగ తమ శ
క్తుల గర్జించునవిగఁ గల
పలువగల పత్రికలు ననుఁబలుపఁగఁగలవే.

కం॥ తొలుతటి దినములలోపలఁ
గలమునకున్ నన్నువ్రాసి గనబడినేనున్
దళతళ కాంతులనాపైఁ
గలజీవితమరుగు నట్టుల గాదుగనాకున్.

చం॥ కలఁగినమానసంబునను గాంతిని మాసినకార్ణంబునన్
నలఁగిన శక్తి యుక్తులను నాహృదయప్రణయస్ఫురార్తిలో
నలువసతీ!యహంకృతుఁడ, నన్ క్షమియింపుమునాదుశక్తినే
పలుమరుచాటెదన్ బరుషవాక్కులఁబల్కెదదైవయుక్తి
చేన్.

ఈతని స్వభావము పరమాద్భుతకరము. తనగొప్పతనమును తాను చెప్పికొనఁడు. చెప్పికొనవలసినప్పుడు బహ్వాత్మాపతప్తుఁడగును. ఈతఁడు కవియనువిషయము ప్రక్కవారికిఁగూడ తెలియదు. తెలిసినవారు గౌరవించిన దానిం బొంగఁడు. గౌరవించనిచోఁ జింతింపఁడు. మాయల నెఱుంగఁడు. స్వభావము అతి స్వతంత్రము. మర్యాదాభంగమగుచోట రారాజునైన కవి తా ఖడ్గమునఁ జీల్చివైచును. ఇట్టిఘట్టము లితనిజీవితమునఁ గలవు. అట్టి ఘట్టములే యితని విషాదకర జీవితమునకు కొంతవరకు హేతువులు. ముఖము నిరంతర విచారద్యోతకము. నడకయందు గాని, వాక్కునను గాని వేషమునను గాని పండితకవియని యణుమాత్రము తెలియఁబడదు. ఎట్టి దుర్వ్యసనములు లేవు జడునివలె గాన్పించును. అహంకారము సున్న. లౌకిక మర్యాదవిడిచి హృదయమును విప్పి యదార్థమును ప్రభునిసన్నిధిని, భిక్షుని సన్నిధి సమభావములతోఁ జూపును. బ్రాహ్మణేతరుఁడయ్యు శాకాహారి. చీమలు, దోమలు, నల్లులు మొదలగువానినిగూడఁ జంపని దయామయుఁడు. బలహీనస్వరూపము. ముప్పదియేండ్లకే వృద్ధుఁడు భగ్నాశయుఁడు. ఈతనినిఁ జూచినవారితని మఱువఁజాలరు.

ఈతఁడొకసారి తన నిరాశాపూరిత విశ్వాసవాయు తరంగములచేఁ బ్రేరితుఁడై 'అభినవకృష్ణరాయఁ'డని యాంధ్రదేశమునఁ బేరెన్నికఁగన్న శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారికి తన ప్రథమకృతులను బ్రకటింప నెనువందల రూప్యము లర్థించుచు 60 పద్యములుగల లేఖవ్రాసెనట. కాని వ్రాసియు దురదృష్టశాలి యాలేఖను వారికిఁ బంపకయే పోయెనట. ఇది రెడ్డిగారికి తెలియనే తెలియదు. ఈకవియొక్క యీ రాజసగుణమును స్వతంత్ర భావోద్రేకము పురోభివృద్ధికి భంగకరములు అనివ్రాసినందులకు వారు నన్ను క్షమింతురుగాక.

ఈతని కవిత్వమును విమర్శించుశక్తిఁగలవాఁడను కాను గాని యిరువదవ శతాబ్దమందలి కవిరాజులలో నీతఁడొకఁడని మాత్రము చెప్పఁగలను.

నెల్లూరు మండలము పేరెన్నికఁగన్న రెడ్డి జమీందారుల కునికిపట్టు.

వారిమూలమున వీరి కృతులు వెలువడుఁగాక! దినమునకొక ప్రౌఢ శతకము రచింపఁగల యీప్రౌఢకవివ్రాత లీతని ప్రతిభకుఁ దగిన విరివిగా లేకుండుట శోచనీయము. ఈతని బాల్యపుకృతులను ప్రకటింపించియు, నూతనకృతులను వ్రాయఁ బ్రోత్సహించియు నాంధ్ర శ్రీమంతులు ధన్యులయ్యెదరుగాక! ప్రస్తుతము వీరున్న గ్రామమునందలి యజమానులు ధనికులునగు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు, శ్రీ మేనకూరు బలరామరెడ్డిగారు, శ్రీ దశాల సోదరులు, వీరిపై యాదరాభిమానములుగల యగ్రికల్చరు డైరెక్టరు పి. హెచ్. రామిరెడ్డిగారు, వీరియున్నతికిఁదోడ్పడి కీర్తిఁ బొందెదరుగాక! కవియు, సోదరప్రాయుఁడును, నాచార్యుఁడునగు నీతనిని శ్రీ చీమలవాగుపల్లి రంగారెడ్డిగారి పుత్త్రిపుత్త్రులు భక్తిగౌరవములతో నీతని జీవితము వికాసవంతమగు నట్లొనర్తురుగాక! అట్లొనర్చి వారును స్వర్గమునందలి తమ వృద్ధజనమునకుఁగూడ నానందమొడగూర్తురుగాక! ఈ శతకమున నీతఁడు

కం॥ నతిశోనీయాయు ని
ర్మితిఁజేసిన రెడ్డికులము వృద్ధినిఁబొందెన్
స్తుతికర్తకు నేమికొదవో
యతులితకోదండరామ! ఆర్తవిరామా.

అని వ్రాసెను. అగునా. సప్తసంతానములలో నొకటగు నాలయనిర్మాణమును జేసిన రెడ్డిమహాశయుల కులము తామరతంపరయ్యెను. సప్తసంతానములలో నొకటియగు శాశ్వతమైనదియు. భక్తులు చదివి తరింప కారణమైనదియునగు శతకనిర్మాత నొక పేదకవిని శ్రీ కీర్తులుపొందకుండునా?

చెన్నపురి
20—3—1940

యస్. సత్యప్రకాశరావు

శ్రీ కోదండరామశతకము

ప్రథమఖండము.

కం॥ శ్రీమద్దివ్యపదాంబుజ
ధామాంతరనటనశీల ధన్యతర రమా
రామా రాజితధామా!
రామా! కోదండరామ! రవిశతధామా. ౧

లఘుటీక॥ ధామాంతర = ఇంటినడుమను; రమారామా = లక్ష్మియనెడు స్త్రీచేత.

కం॥ ప్రేమసుధారసధారా
భూమదృగంచలవిలాస! బుధనుతిరావ
స్తోమాంచితదిక్సీమా!
రామా! కోదండరామ! రవిశతధామా. ౨

కం॥ భీమాహవధామానల
భూమజ్వాలాంతరారి భూపద్రుమ! భ
క్తామయ వైద్యోత్తమ! శ్రీ
రామా కోదండరామ! రవిశతధామా. 3

ల॥ టీ॥ భిమ = భయంకరమైన, అహవ = యుద్ధమునందలి, ధామ - పరాక్రమము అనెడు, అనల = అగ్నియొక్క...

కం॥ ధీమజ్జనదృక్సోమా!
సోమాజామరనుత తతసోమోద్దామా!
ధామాపహసితరామా!
రామా! కోదండరామ! రవిశతధామా. ౪

ట॥ టీ॥ సోమ = చంద్రుఁడా; స + ఉమ + అజ...... ఈశ్వ
రుఁడు బ్రహ్మ......

క॥ మామకకవితాకామన!
కామనకాంతిప్రహసితకామా! కామ
స్తోమసురాగారామా!
రామా! కోదండరామ! రవిశతధామా. ౫

ట॥ టీ॥ మామకకవితాకామన = నా కవిత్వమం దిచ్ఛఁగలవాఁడా,
కామనకాంతి... చక్రనికాంతిచేత...; సుర + అగ + ఆరామ = కల్ప
వృక్షములతోఁటవంటివాఁడా.

కం॥ నీమహితాలయమునందేను
గామిమముఁజేర్చితి విట శుభకాంక్షను నీపై
నీమెయిశతకముఁజెప్పెద
రామా కోదండరామ! రవిశతధామా. ౬

కం॥ కామితకల్పుఁడవనియుఁ
గామిడిదైవంబవనియుఁ గర్మధ్వంసో
ద్దాముఁడవనియును గొలుతును
రామా! కోదండరామ! రవిశతధామా. ౭

ట॥ టీ॥ గామిడిదైవము = ఉత్తమదైవము.

కం॥ తామసశీలిని దీలిన
దీమసబుద్ధిని ప్రవృద్ధతీక్ష్ణారిజ్వా
లామగ్నుఁడ నుద్విగ్నుఁడ
రామా! కోదండరామ! రవిశతధామా. ౮

అ॥ టీ॥ దీలిన దీమసబుద్ధిని = డిల్లపడిన ధైర్యబుద్ధిఁగలవాఁడను.
ఉద్విగ్నుడన్ = భయమును పొందినవాఁడను.

కం॥ ప్రేమించి యోమఁగలవని
నేమంబున నీపదమున నిలిపితి మది; లూ
లామాలము సేయకు మో
రామా! కోదఁడరామ! రవిశతధామా. ౯

అ॥ టీ॥ లూలామాలము = మోసము

కం॥ కామించునె కలువ రవిని
ప్రేమించునె తమ్మి శశిని, విడుచునె యుష్మ
న్నామధ్యానము నామతి
రామా! కోదండరామ! రవిశతధామా. ౧౦

కం॥ సౌమిత్రిని భూపుత్త్రిని
సామీరిని వారి వీరి సర్వామరులన్
బ్రేమించియు ననుఁబ్రాముదె!
రామా! కోదండరామ! రవిశతధామా. ౧౧

అ॥ టీ॥ ప్రాముదె = బాధింతువా?

క॥ ఆముకొనిన పాపంబుల
నాముష్కుఁడ నెట్టులబ్బు నాముత్రికమున్
బ్రేమంబున నోమకుండిన
రామా! కోదండరామ! రవిశతధామా. ౧౨

అ॥ టీ॥ ఆముకొనిన = పైకొనిన; ఆముష్కుఁడకా = బంధితుఁడను; ఆముత్రికము = పరలోకసంబంధసుఖము.

క॥ ధీమంతుఁడ శ్రీమంతుఁడ
నేమీయని నిన్నుఁదలఁప నిష్ఫలము చనె గ
ర్వామయ మిదిగో యంజలి
రామా! కోదండరామ! రవిశతధామా. ౧౩

క॥ ప్రేమంబున నరిసోదరు
నోమిన కరుణానిధివట! యూహాహా తండ్రీ!
నామొఱ వినకుండు టెటుల
రామా! కోదండరామ! రవిశతధామా. ౧౪

క॥ కౌముదచంద్రోపమమై
క్షేమంకరమై పరమయి, శివకరమగు హా
సామేయము నీవదనము
రామా! కోదండరామ! రవిశతధామా. ౧౫

అ॥ టీ॥ కౌముదచంద్ర + ఉపమమై - కార్తీకచంద్రునితో సమానమై.
శివకరమగు = సుఖమును కలిగించునదియగు

కం॥ ధీమంతులఁబో్రచుటలో
నేమున్నది గొప్పతనము, హీనాత్ముని న
న్నోమినఁగద నీమహిమము
రామా! కోదండరామ! రవిశశిధామా. ౧౬

కం॥ ఏమో! ఎటనో! ఎరిఁగా!
ప్రేమం గాచితి వనెదరు విబుధులు; నన్నుం
గోమునఁ గనిన నిజంబిది
రామా! కోదండరామ! రవిశశిధామా. ౧౭

టీ॥ గోమునన్ = ప్రేమతో.

కం॥ అంహుఁడ, శంకాతంకుఁడ
సంకటపంకనటనశీలజకళంకుఁడ, మో
హాంకుఁడ, మంకుఁడఁగనుము! శు
భంకర! కోదండరామ! భాస్వద్ధామా. ౧౮

టీ॥ అంహుఁడ = పాపిని; మోహ + అంకుఁడన్ = మోహముచే గుర్తింపఁబడినవాఁడను.

కం॥ సకలగ్రామణి యనియు న
నికటామరమణి యనియును నిజకాంతిహాప
ప్రకటాంబరమణియనియు నె
న్నికఁగల కోదండరామ! నిర్మలధామా. ౧౯

టీ॥ సకలగ్రామణి = అన్నిటముఖ్యుఁడు; నికట, అమరమణి = దగ్గరగలచింతామణి; అంబరమణి = సూర్యుఁడు.

కం॥ శాంతుఁడవని బుధహృదయని
శాంతుఁడవని, సుజనవనవసంతుఁడవని, ధీ
మంతుఁడవని, దాంతుఁడవని
యెంతును కోదండరామ! యినశతధామా! ౧౦

కం॥ శ్రీకరుఁడవు, కరుణామృత
శీకరుఁడవు భక్తజనవశీకరుఁడవు దు
ర్లోకాళీభీకరుఁడవు
ప్రాకటకోదండరామ! రవిశతధామా! ౧౧

కం॥ దోషంబులఁ జేసితి ని
ర్దోషుని నిన్గాంచుకోర్కి తోరం బెటులీ
దోషికిఁ గాన్పింతువో! గుణ
భూషణ! కోదండరామ! బుధజనకామా. ౧౨

కం॥ వెతలంబడితిని బహుధా
మతియుంజలియించెను గతిమాలినవాఁడన్
బ్రతిమాలెద శతవిధముల
గతివని కోదండరామ! ఘనతరరామా. ౧౩

౧౩ టీ॥ బహుధా = అనేకవిధముల.

కం॥ శ్యామలకోమలదేహా!
సోమక్రమ విజితవైరి శోభితబాహా!
ధీమహిమావిలమోహా!
రామా! కోదండరామ! రవిశతధామా. ౧౪

౧౪ టీ॥ సోమక్రమ = పరాక్రమాక్రమముచేత.

కం॥ భూమామరవరనాయక!
భీమారిహననలసద్వివిధసాయక! సు
త్రామాభయదాయక! శ్రీ
రామా! కోదండరామ! రవిశతధామా! ౧౪

ల॥ టీ॥ భీమ = భయంకరులైన, అరి = శత్రులను, హనన = చంపు
నట్టి...

కం॥ నవవనబహువిధనైభవ!
భవరోగభయార్తిహరణ భావా! భావో
ద్భవభాభాసుర! సురనుతి
రవశత! కోదండరామ! రవిశతధామా. ౧౫

ల॥ టీ॥ భావోద్భవ + భా + భాసుర = మన్మథునివంటి కాంతిచే
ప్రకాశించువాఁడా.

కం॥ అంబరచుంబితధామా
డంబర! కనకాంబర! ఖనటత్కీర్తినటీ
లంబనశితరుచిమద్వి
శ్వంభర! కోదండరామ! భాస్వద్ధామా. ౧౬

ల॥ టీ॥ ఖనటత్ = ఆకాశమున నటించుచున్న, కీర్తినటీ = కీర్తి
యనెడు నాట్యాంగనయొక్క, లంబన = హారముయొక్క, శితరుచి
మత్ = తెల్లని కాంతితోఁగూడిన, విశ్వంభర = లోకముగలవాఁడా.

కం॥ హంసకులార్గ్రవతంసా!
హింసాకరదైత్యవంశహృద్విధ్వంసా!
హంసలలలితాంస! బుధరి
రంసా! కోదండరామ! రవిశతధామా. ౧౭

ల॥ టీ॥ బుధరిరంసా— పండితులతో సానందించుకోర్కెఁగలవాఁడా

కం॥ అంబుజసమకాంత్యాంబక;
అంబకవిధ్వంసితాసురాంగక! అంగా
డంబరరుచివినిర్జితకో
లంబక! కోదండరామ! లాలితధామా. ౨౯

టీ॥ ......అంబక = కన్నులుగలవాఁడా; అంబక + విధ్వంసిత = బాణముచేత నాశనము చేయఁబడిన...

కం॥ భూమభవధ్యానానం
దామేయుఁడు గోపన నిను నండఁగఁగొనిగా
దే మహిమఁగ యశముఁగొనె
రామా! కోదండరామ! రవిశతధామా. ౩౦

కం॥ రారాజత్కీర్తిసుధా
ధారాపాండురభవన్నితాంతదిగంత
స్ఫారునిఁగా నొనరింపవె
ధీరా! కోదండరామ! దివ్యనామా. ౩౧

టీ॥ రారాజత్ = మిక్కిలి ప్రకాశించుచున్న; పాండురభవత్ = తెల్లనగుచున్న. నితాంత = ఎడతెగని, దిగంత = దిక్కులతుదలచేత స్ఫారునిగాఁ = ప్రకాశించువానిఁగా.

కం॥ భంగాపాదకపాప
త్వంగన్మానసుఁడఁ గొలుతుఁ దద్దయు నీమఁగా
రంగత్సుఖసందన్మతి
రంగా! కోదండరామ! రవిశతధామా! ౩౨

టీ॥ త్వంగత్ = కంపించుచున్న, సందత్ = సంతోషించుచున్న.

కం॥ జహదజహత్కామంబుల
సహాయిఁ బగ రాని వెతల, సాగని పనులన్
దహియింపఁబడెను డెంపం
బిహమునఁ గోదండరామ! యినశతధామా. ౩౩

ఆ॥ టీ॥ జహత్ + అజహత్ + కామంబులన్ = విడుచుచున్నవియు విడువనివియు నగు కోరికలచేతను.

కం॥ నినుఁ గొల్వ ముక్తిప్రాప్తియె!
నిను నుతియింపని కవనము నిక్కపుచదురే!
నిను మించు పతియుఁ గలడే!
జనకా! కోదండరామ! జననుతనామా. ౩౪

ఆ॥ టీ॥ ప్రాప్తియె = దొరకునా; చదురే = నేర్పా.

కం॥ సంకుచదాత్మాంభోజం
బింక భవద్వదననిత్యహేళినిఁ గని ని
శ్శంకన్ వికసించుత! శ్రీ
మాంకా! కోదండరామ! యతులితధామా. ౩౫

ఆ॥ టీ॥ సంకుచత్ = ముకుళించుచున్న; నిత్యహేళి = ఎల్లప్పుడుండు సూర్యుఁడు.

కం॥ ఉన్నమదంచితశిరమున
సన్నుతమార్గంబున, సుఖసంఘాంతరమం
దెన్నఁడు చరియింపంగల
నన్నా! కోదండరామ! యతులితధామా, ౩౬

ఆ॥ టీ॥ ఉన్నమత్ = ఎత్తఁబడిన.

శ్రీ కోదండ రామ శతకము

ద్వితీయఖండము.

కం॥ శుౖతిభూషణనామా! వి
శుౖతగుణకలనాభిరామ! క్షోణీతనయా
స్తుతవల్ల్యాశ్రయసద్రుమ!
యాతులితకోదండరామ! అరివిరామా. ౧

ల॥ టీ॥ క్షోణీతనయా = సీతయనెడు, స్తుత = పొగడఁదగిన, వల్లీ = తీగకు, ఆశ్రయ = ఆశ్రయమైన, సద్రుమ = మంచివృక్షమా.

కరి॥ నతనానామరసేవిత!
ప్రతవిశ్రుతభక్తలోకభావిత! నిత్యో
న్నతభావాంబుజభాసిత!
యతులితకోదండరామ! అరివిరామా. ౨

కం॥ తతరాక్షసశిక్షణచణ!
పతితవ్రజరక్షణఘన! పావనచరణా!
గతమార్గణ మృతరావణ!
యతులితకోదండరామ! అరివిరామా, 3

ల॥ టీ॥ చణ = సమర్థుఁడా; గత = వెడలిన, మార్గణ = బాణములచే, మృత = చనిపోయిన; రావణ = రావణుఁడు కలవాఁడా.

కం॥ వితతదయార్ద్రదృక్చాలన!
యతితతిపాలన! శ్రుతినిచయవనీమార్గో
ద్ధతజనమానసఖేలన!
యతులితకోదండరామ! ఆర్తివిరామా. ౪

అ॥ టీ॥ దృక్ = చూపులు; చాలన = వ్యాపింపఁజేయువాఁడా.
ఖేలన = క్రీడించువాఁడా.

కం॥ గతి నీవే యనియున్, స
ద్గతులకుఁ గర్తవునీవగద యనియును దు
ర్గతి దుర్గతిగా వేఁడెద
నతులిత కోదండరామ! ఆర్తివిరామా. ౫

కం॥ ప్రతిఁగానోపను, పొగడన్
మతియుం జాలదు చలించు మాటికి ధృతియున్
పతితుండ నుద్ధరింపుము
యతులితకోదండరామ! ఆర్తివిరామా. ౬

అ॥ టీ॥ ధృతి = ధైర్యము.

కం॥ యతనంబులు వెతలయ్యెను
పతనంబులు నా యభీష్టవర్గములయ్యెన్
ధృతిచాలదు మతినిల్వదు
యతులితకోదండరామ! ఆర్తివిరామా. ౭

కం॥ కృతములు పాపంబులు, సం
భృతములు తాపంబులు, బహువిధములు పాటుల్
గతములు శక్తులు- గావవె
అతులితకోదండరామ! ఆర్తవిరామా. ౮

అ॥ టీ॥ కృతములు = చేయఁబడినవి, సంభృతములు = భరింపఁబడినవి, గతములు = పోయినవి.

కం॥ అతిదారుణకర్మానల
గతశక్త్యుత్సాహబీజకారణజాతో
ద్ధతదుఃఖాక్రాంతుండను
అతులితకోదండరామ! ఆర్తవిరామా॥ ౯

అ॥ టీ॥ అతిదారుణ = మిక్కిలి భయంకరమైన, కర్మ + అనల = కర్మ అనెడు అగ్నియందు, గత = పోయిన, శక్తి + ఉత్సాహ = శక్తి ఉత్సాహములు అనెడు, బీజ = విత్తనములు, కారణ = కారణముచేత, జాత = పుట్టిన, ఉద్ధతదుఃఖ = చెలరేగిన దుఃఖముచేత, ఆక్రాంతుండను = ఆక్రమింపఁబడినవాఁడను.

కం॥ నుతమై జనకసుతాసే
వితమై, మౌనీంద్రహృదయవీథీగతమై
శ్రుతమగు పదముం గొలుతును
అతులిత కోదండరామ! ఆర్తవిరామా. ౧౦

అ॥ టీ॥ నుతము = పొగడఁబడినది, గతము = పొందినది; శ్రుతము = ప్రసిద్ధమైనది.

కం॥ ప్రతిషేధింపుము పాపము
ప్రతిపాదింపుము సుఖంబు భక్తిని ప్రథయున్
ప్రతియత్నంబొనరింపుమి
యతులిత కోదండరామ! ఆర్తివిరామా. ౧౧

ల॥ టీ॥ ప్రతిషేధింపుము = అడ్డగింపుము; ప్రతియత్నము = ఆను
కూల్యము; ప్రథ = కీర్తి

కం॥ భృతములు జగములు నీచే,
సుతునన్ భరియింప భరమె! చ్యుతపాపుంగా
ప్రతిభాధిపుగాఁజేయుమి
అతులిత కోదండరామ! ఆర్తివిరామా. ౧౨

ల॥ టీ॥ భృతములు = భరింపఁబడినవి; చ్యుతపాపుఁడు = జారిన
పాపములుగలవాఁడు; ప్రతిభా + అధిపుడు = మహిమకుప్రభువు

కం॥ మతకరినై ప్రతిహారకు
గతిఁబోకుము బుద్ధిపుట్టిని గల మోదేవా!
గతి నీవే యని వేఁడితి
నతులితకోదండరామ! ఆర్తివిరామా. ౧౩

ల॥ టీ॥ మతకరి = మాయావి; ప్రతిహారకుగతి = గారడివానిరీతి.

కం॥ శ్రుతులకు నందవటంచును
వ్రతులకుఁ జిక్కవనియుంచుఁ బలుకుదురె నన్
నతిఁజేసినఁ బోనేరుదువె!
యతులితకోదండరామ! ఆర్తివిరామా. ౧౪

కం॥ సుతుఁడఁ, పతితుఁడ దీనుఁడ
నతమతి నతిదుఃఖవశుఁడ, నమ్మినవాఁడఁ
బ్రతివాసిఁ గావ వలదె!
యతులితకోదండరామ! ఆర్తవిరామా. ౧౫

ల॥ టీ॥ నతమతిఁ = లొంగినమనస్సుగలవాఁడను; ప్రతివాసిఁ = ఇరుగుపొరుగువాఁడను (దేవాలయ పరిసరమున నుండువాఁడను)

కం॥ ప్రతిపక్షానుజరక్షా
ప్రతిపత్తింగల్గు దేవవరుడవు; భక్త
ప్రతతి భరించుట వింతయె
యతులితకోదండరామ! ఆర్తవిరామా. ౧౬

ల॥ టీ॥ ప్రతిపక్ష-అనుజ = శత్రుని తమ్ముఁడగు విభీషణుని, రక్షా = కాపాడుటవలని. ప్రతిపత్తిఁ = గౌరవమును.

కం॥ ప్రతిభాప్రతిముండవు ధీ
తతిరక్షాదీక్షితుఁడవు; దక్షుఁడవు, రమా
పతివి గనుము ననుఁజాలును
అతులిత కోదండరామ! ఆర్తవిరామా. ౧౭

ల॥ టీ॥ ప్రతిభా - అప్రతిముండవు = మహిమచే సాటిలేనివాఁడవు ధీతతి = బుద్ధిమంతుల సమూహమును...

కం॥ నతితో నీయాలయుని
ర్మితిఁజేసిన రెడ్డికులము వృద్ధినిఁబొందెన్
స్తుతికర్త నేమిడెదవో;
యతులితకోదండరామ ఆర్తవిరామా. ౧౮

కం॥ అతిదారుణహంతఁ గృపా
మతిఁగాచెడివాఁడవంట; మహిమంబసదే!
శతగతులను నుతియింతును
అతులితకోదండరామ, ఆర్తివిరామా. ౧౯

ఆ॥ టీ॥ అసదే - తక్కువయా?

కం॥ సతిశాపమోక్షదంబును
యతిశిఖినివహాంబుదమునునగు నీపదముల్
ప్రతిదినమును మతినునుతుదు
అతులితకోదండరామ; ఆర్తివిరామా. ౨౦

ఆ॥ టీ॥ యతి-శిఖి - నివహ - అంబుదము = మునులనెడు నెమిళ్ళ సమూహమునకు మేఘము.

కం॥ ప్రతిషిద్ధకృతులఁజేసితిఁ
బ్రతిపత్తిని జూర్చుకొంటిఁ బశ్చాత్తాపం
బతిమాత్రము నాకిచ్చుట
నతులిత కోదండరామ; ఆర్తి విరామా. ౨౧

ఆ॥ టీ॥ ప్రతిషిద్ధకృతులు = నిషేధింపఁబడినపనులు; అతిమాత్రము = అధికము.

కం॥ ఇతికర్తవ్యం బెఱుఁగక
కతిలంబడితిని; పథంబు ఘోరము నడువం
గాతుకాదు; నడిపింపు జనక!
యతులితకోదండరామ! ఆర్తి విరామా. ౨౨

లి॥ టీ॥ ఇతికర్తవ్యము = ఇది చేయఁదగినది అని; కుతిలంబడితి = బాధఁబడితిని; కౌతుకము = సందేహించుట.

కం॥ పిత యనినన్ మాత యనిన
నితవరియన భ్రాతయనఁగ నెవ్వఁడు తండ్రీ!
పతివీవగాక నాకిట
నతులితకోదండరామ! అరి విరామా॥ ౨౩

లి॥ టీ॥ ఇతవరి = హితము చెప్పువాఁడు

కం॥ సుతబుధరక్షాదీక్షా
గతవీక్షా! శిక్షితార్య కల్మషపక్షా!
వితతాంభోజాతాక్షా!
యతులితకోదండరామ! అరి విరామా ౨౪

లి॥ టీ॥ సుత = పొగడఁబడిన, బుధ = పండితులను, రక్షా = గాపాడెడు, దీక్షా = దీక్ష చేత, ఆగత = వచ్చిన, ఏక్షా = చూపులుగలవాఁడా!

కం॥ శతకోటికోటిధామా!
శతధృతిధృతిహాసనదైత్యసంగరభీమా!
శతశతమంగళనామా!
యతులితకోదండరామ! అరి విరామా. ౨౫

లి॥ టీ॥ శతకోటి-కోటిధామా = కోటివజ్రాయుధముల ప్రకాశము కలవాఁడా. శతధృతి = బ్రహ్మయొక్క, ధృతిహాసన = ధైర్యమును నవ్వునట్టి, దైత్య = రాక్షసులకు, సంగర = యుద్ధమునందు, భీమా = భయంకరుఁడా.

కం॥ కుతపకులార్ణవసోమా!
చతురాగమవినుతనామ! సన్నుతకామా!
యతివేలగుణస్తోమా!
యతులితకోదండరామ! అరివిరామా. ౨౬.

ల॥ టీ॥ కుతప = సూర్యునియొక్క, అతివేల = విస్తారమైన.

కం॥ కుతలసుతా లలితలతా
నితాంతయావనలతాంతనృత్యకళాభా
సితాసితమహితషట్పద!
అతులితకోదండరామ! అరివిరామా. ౨౭

ల॥ టీ॥ కుతలసుతా = సీతయనెడు, లలితలతా = చక్కని తీగ యొక్క, నితాంతయావన = ఎడతెగని ప్రాయము అనెడు, లతాంత = పువ్వుపైని, నృత్యకళా = ఆడెడు విద్యచే, భాసిత = ఒప్పుచున్న, అసిత = నల్లని, మహిత = గొప్ప, పట్పద = తుమ్మెద యగువాండా

కం॥ శ్రుతులకు భూషగ, నాల్కక
మృతధారగ హృద్గుహకును మిహిరబింబముగా
జతపడు నీదగునామం
బతులితకోదండరామ! అరివిరామా. ౨౮

ల॥ టీ॥ మిహిరబింబము = సూర్యబింబము.

కం॥ నతశీలుర, వ్రతపాలుర
గతిహీనుల నుతచరితుల, గతదోషుల, నీ
వతిలోలతఁ గాతువు గద!
యతులితకోదండరామ! అరివిరామా. ౨౯

కం॥ గతపుణ్యులఁ దతదోషులఁ
బ్రతికృష్టులఁ గితవజనులఁ బ్రతియోగితతిఁ
బ్రతిఘాతన మొనరింపవె!
యతులితకోదండరామ! ఆర్త విరామా. 30

లఘుటీ॥ బ్రతికృష్టులు = అనాచారులగు నింద్యులు కితవజనులు = మోసకాండ్రు, ప్రతియోగులు = శత్రువులు, ప్రతిఘాతనము = చంపుట.

కం॥ ప్రతిదినసేవాగతజన
వితతిఁ భవదర్చనరతవిప్రవరతతిఁ
గుతుకమునఁ గనుగొందును
నతులితకోదండరామ ఆర్త విరామా. 3౧

కం॥ చతురాననజనకుండవు
చతురాగమవినుతుఁడవు విశాలవిబుధహృ
త్ప్రతిసదనుండవు నీవో
యతులితకోదండరామ! ఆర్త విరామా. 3౨

కం॥ మతికిఁ మతివై, ధృతికిఁ
ధృతివై విధికిఁ విధివయి దేలింపు సుధా
సితకీర్తి క్షీరధి నను
నతులితకోదండరామ! ఆర్త విరామా. 33

లఘుటీ॥ సుధా = అమృతమువలె, సిత = తెల్లనైన, కీర్తి = కీర్తి యనెడు, క్షీరధిన్ = పాలసముద్రమునందు

కం॥ పతివని పితవని గతివని
యతికరుణారతివని జలజాయతనాసం
గతమతి వని నుతియింతును
నతులితకోదండరామ! ఆర్తవిరామా. ౩౪

ఌ॥ టీ॥ జలజ–ఆయతనా = లక్ష్మితో, సంగత = కూడిన, మతి = మనస్సుకలవాఁడు.

కం॥ నుతిహారంబెద నిడ దృ
క్తతిసుమములఁబాదపూజఁదనరింపఁగ హృ
ద్గతునింజేయఁగఁ గోరిక;
యతులితకోదండరామ! ఆర్తవిరామా. ౩౫

కం॥ హృతవిధి మఱపింపఁగ ని
న్నతిపాపంబులఁ బొనరిచి యాపై నీపై
మతిఁజేర్చితి క్షంతవ్యుఁడ
నతులిత కోదండరామ! ఆర్తవిరామా. ౩౬

శ్రీ కోదండరామ శతకము

తృతీయఖండము.

కం॥ దండ మజాండాధీశా!
దండ మనంతమహిమాస్పదకళావేశా!
దండము కరుణావేశా!
దండము కోదండరామ! ధామోద్దామా. ౧

ట॥ టీ॥ వేశా = గృహమైనవాఁడా, ధామ-ఉద్దామా = కాంతిచే గొప్పవాఁడా.

కం॥ చండాఘతండఖండన!
చండాంశుకులార్ణవజనచయమండన! దో
ర్దండాహతారిభండన!
దండము కోదండరామ! ధామోద్దామా. ౨

ట॥ టీ॥ దోర్దండ = దండములవంటి భుజములచే, ఆహత = కొట్టబడిన, అరి = శత్రువులుగల, భండన = యుద్ధముగలవాఁడా

కం॥ అండజకులరాడ్వాహన!
ఖండితకిల్బిషజనసుఖకల్పన! దశదిక్
హిండితమహిమామోహన!
దండము కోదండరామ! ధామోద్దామా. 3

ట॥ టీ॥ ఖండిత = నాశనమైన. కిల్బిష = పాపములుగల, జన = జనులకు, సుఖకల్పన = సుఖముగలిగించువాఁడా హిండిత = వ్యాపించిన

కం॥ ఖండితశివకోదండా!
దండితభీమారివీరతండా! సుగుణా
ఖండా! సాష్టాంగంబుగ
దండము; కోదండరామ! ధామోద్ధామా! ౪

కం॥ హిండితమంగళకాండా!
కాండవిఖండితదురంతఖలజనదండా!
దండానతబుధతండా!
దండము కోదండరామ! ధామోద్ధామా. ౫

ల॥ టీ॥ హిండిత = వ్యాపించుచున్న, మంగళకాండా = శుభసమూహముగలవాఁడా కాండ = బాణములచేత; విఖండిత, = ముక్కలుచేయఁబడిన, దురంత = అంతములేని, ఖలజన= పాపాత్ములనెడు, దండా = కట్టెలుగలవాఁడా.

కం॥ పండితరతివని కరుణా
మండితమతివని లసద్రమాపతివని నీ
యండం గతియని బడితిని
దండము కోదండరామ! ధామోద్ధామా. ౬

కం॥ బెండగిలు శక్తి నలసితి
దండసిలు ప్రతిభ నిలిచితి దాదృఁడనై నన్
దండింపకు సాష్టాంగము
దండము కోదండరామ! ధామోద్ధామా.

ల॥ టీ॥ బెండగిలు = పెల్లగిల్లఁబడిన; దండసిలు = అణఁగిన

కం॥ నీయట్టి ప్రభువు గలుగఁగ
నే యిట్టుల నిట్టియిడుమ లేలావచ్చెన్
నాయట్టిదీనుఁ జూడవు
న్యాయమె! కోదండరామ! యతులితధామా. ౮

కం॥ అరుసం బతివేలముగా
కరమలరగు భక్తి నీకు కరములు మొగుపన్
దొరకొనువాఁ డెట్టిఘనుఁడో!
పరమా! కోదండరామ! భాస్వద్ధామా. ౯

టీ॥ క॥ అరుసంబు = సంతోషము; అతివేలముగాన్ = హద్దుమీరినదిగా.

కం॥ పుట్టించిన నీకృపచేఁ
బుట్టవలెన్ భక్తి గాని పొరిఁబొరిఁ జదువం
బుట్టునె! విద్యయె! కృషిఁజే
పట్టఁగఁ గోదండరామ! పావననామా. ౧౦

కం॥ నుతిసేయఁగ నతిసేయఁగ
నతివేడ్కను నిన్నుఁ గొల్వ, హర్షాశ్రులన్
తతగతి రాల్పఁగ రతినీ
సుతులకుఁ గోదండరామ! శ్రుతిహితనామా. ౧౧

కం॥ మెండగు వెతలో డెందము
మండఁగ మందంగబుద్ధి మాన్పవె నిన్ను
ద్దండతఁ దిట్టితిఁ దండ్రీ!
దండము కోదండరామ! ధామోద్ధామా. ౧౨

కం॥ దండివి, దండితపాపివి
పండితమండలహృదయ నభప్రచురితమా
ర్తాండుండవు గండండవు
దండము కోదండరామ! ధామోద్ధామా. ౧౩

ల॥ టీ॥ దండివి = సమర్థుడవు, గండండవు = వీరుండవు, హృదయ నభప్రచురిత = హృదయమనెడు ఆకాశమున వ్యాపించిన.

కం॥ అండం బిండితపాపము
హిండితమై దండమిడియె నిటుజూడుము నిన్
మండాడెదఁ గొండాడెద
దండము కోదండరామ! ధామోద్ధామా. ౧౪

ల॥ టీ॥ పిండితపాపము = దట్టమైనపాపము; హిండితమై = వ్యాపించినదై మండాడెదన్ = దీనతతో యాచించెను కొండాడెదను = పొగడెదను.

కం॥ కన్నీరే మున్నీరుగ
త్వన్నామం బమృతముగను ద్వత్పాదములే
హృన్నయనంబులుగా నా
కున్నవి; కోదండరామ! యుదుతరధామా. ౧౫

కం॥ బన్నములంబడి నిన్న
న్నన్నా-యని పిలిచినాఁడనైనంబోవన్
గన్నరావన్నా! నా
యన్నా! కోదండరామ!యతులితధామా. ౧౬

కం॥ కరుణింపు దిగంతచర
ద్వరకీర్తి నటీనటనము; పరమరమాసుం
దరముఖదర్శనఘటనము
వరముగ; గోదండరామ! పావననామా. ౧౭

కం॥ ధిషణాధికధిషణునిఁగా
దృషితావనివనదునిగను, తేజఃకూలం
కషుగాఁజేయుమి; జితవి
ద్విషజన! కోదండరామ! దివ్యన్నామా. ౧౮

ఉ॥ టీ॥ ధిషణాధికధిషణునిగాన్ = బుద్ధిమంతులలో గొప్పబుద్ధిమంతునిగా, తృషిత = దప్పిపొందిన, అవని = లోకమునకు, వనదునిగ = మేఘునిగ తేజఃకూలంకషుగాన్ = తేజస్సుచే నొడ్డునొరయుచున్నవానిఁగా

కం॥ సంసారసంతమసంబున
హింసాత్మకవైరిషట్క హింసకు దీపో
త్తంసము కవనము; పాప
ధ్వంసా! కోదండరామ! పావననామా. ౧౯

కం॥ తెలిసియుఁదెలియకచేసితిఁ
గలుషంబుల వానిఁదెల్పఁగలనా? ఖలునిన్
జలమూనకయేలుము, నిన్
దెలుతును కోదండరామ! దివ్యన్నామా. ౨౦

ఉ॥ టీ॥ తెలుతును = నమస్కరింతును.

కం॥ ఆపదఁదలఁచును, సుఖమున
నీపదమును మఱచుజనము; నేనో సుఖినై
నీపద మెద నుంతుఁ దలఁతు
నాపదఁ గోదండరామ! యతులితధామా. ౨౧

కం॥ తృణమును మేరువు మేరువుఁ
దృణముగ నుదధిని పృథివిగ, బృథివి నుదధిగా
నొనరుపఁగలవాఁడవు కృపఁ
గనవే! కోదండరామ! ఘనతరనామా. ౨౨

కం॥ నీపదములఁగొల్వంగా
నీ పద్యావళిని వ్రాయ నీమూర్తిఁగనన్
నీపాటల వినఁగోరిక
శ్రీపా! కోదండరామ! స్థిరతరనామా. ౨౩

కం॥ బహుకారణవాతాహత
మహనీయకవిత్వ దీపమందిరమగు హృ
ద్గుహ; కావునఁ గృతిఁజూపుమి
సహనము; కోదండరామ! శాశ్వతధామా॥ ౨౪

ల॥ టీ॥ వాత-ఆహత = గాలిచే కొట్టఁబడిన. కృతి = పుస్తకము

కం॥ మతిహీనత గతిహీనత
యతిదారిద్ర్యమునుగూడి యతులితశక్తిన్
హతమార్పఁగ మారెను జీ
వితమే! కోదండరామ! విశ్రుతనామా, ౨

కం॥ బంధుర కరుణాకర! అరి
సింధురపంచాననవర! స్మితరుచిమధురా!
మంధరధర! సర్వగుణదు
రంధర! కోదండరామ! రవిశతధామా. ౨౬

ల॥ టీ॥ స్మిత = నవ్వుయొక్క, రుచి = కాంతిచేత, మధురా = తియ్యనివాడా.

కం॥ నిత్యా! నిర్మల! నిస్తుల
కృత్యా! నిఖిలాధిప! నిజకృతినందితస
ద్భృత్యా! నీరధిసుతదాం
పత్యా! కోదండరామ! భాస్వద్ధామా. ౨౭

ల॥ టీ॥ నిజకృతి = తన కార్యములచే, నందిత = సంతోషింపబడిన.

కం॥ అరుణారుణవరచరణా!
చరణానతసురసమాజసంస్తుతిజృంభ
త్పరమరమాకరకరుణా
భరణా! కోదండరామ! భాస్వద్ధామా. ౨౮

ల॥ టీ॥ అరుణారుణ = మిక్కిలి యెఱ్ఱనైన చరణ-ఆనత = పదములపైఁ వ్రాఁగిన, సురసమాజ = దేవతాసమూహముయొక్క, సంస్తుతి = మంచిపొగడ్తచే, జృంభత్ = చెలరేఁగిన, పరమరమాకర = శ్రేష్ఠమగు లక్ష్మినిగలిగించు, కరుణా = దయయే, ఆభరణ = అలంకారముగాఁగల వాఁడా

కం|| సురవందన! దృక్ఛందన!
పరమారాత్యక్రిందన! విభవకరిమజ్జితళం
కరసంక్రందన! మాయా
హారణా! కోదండరామ! అంచితధామా. ౨౯

౯|| టీ|| పరమ-అరి-అక్రందన = గొప్పశత్రువుల నేడ్పించువాఁడా

కం|| కాళీవరప్రసాదుఁడ
క్షాళితహృదయాంబుజాతజంబాలుఁడ, భ
క్తాళీసేవాకేళీ
శీలుఁడ! కోదండరామ! జితరవిధామా. ౩౦

ల|| టీ|| క్షాళిత = కడుగఁబడిన.

కం|| నరసాంబాకృష్ణసుతుఁడ
సరసకళింగజుఁడఁ గిరి సాందరికపీందరి
స్థిరతరసేవాలోలుఁడ
వరదా! కోదండరామ! పావననామా. ౩౧

కం|| పండితపదవిని నెల్లా
ర్మండలములనున్నవాఁడ, మహిత కవీంద్రో
ద్దండయశోభితుఁడ శ్రీ
మండన! కోదండరామ! మంజులనామా. ౩౨

ల|| టీ|| శ్రీమండన = లక్ష్మీనలంకారముగా గలవాఁడా.

కం॥ పదియాఱేఁడుల యీఁడునఁ
బదపడి కవినై నయట్టి ప్రౌఢుఁడఁ గడు నీ
పదయుంగన నజ్ఞాతుఁడ
సదయా! కోదండరామ! శశ్వద్ధామా. ౯౩

ట॥ టీ॥ అజ్ఞాతుఁడన్ = తెలియఁబడనివాఁడను.

కం॥ శాపగ్రస్తుఁడనో!, కడు
బాపినొ, కానియెడ నిరతభాస్వత్కీర్తి
దీపితదినముల నేటికిఁ
జూపవు, కోదండరామ! సురుచిరనామా. ౯౪

కం॥ భద్రచరిత్రాత్మక! య
ముద్రిత కృతు లిన్నినాళ్ళు మూలను నుండన్
నిద్రింగూరితివా! ని
ర్నిద్రా! కోదండరామ! ప్రియతరనామా. ౯౫

౯॥ టీ॥ నిర్నిద్రా = జాగరూకతకలవాఁడా.

కం॥ ఏమోవ్రాసితి, నిన్నే
మేమో యడిగితిని తండ్రి! హితమెటు లటులన్
గామిత మిడిగావుము శ్రీ
రామా! కోదండరామ! రవిశతధామా. ౯౬

సంపూర్ణము.

ఓంశాంతి శ్శాంతి శ్శాంతిః

☞ ఈ గ్రంథకర్త కృతములై ప్రకటనమునకు సిద్ధముగనున్న కృతులు.

---

1. హృదయనివేదనము (నానాకవులచే కొనియాడఁబడిన 240 పద్యములు గల [illegible] కృతి)

2. రుద్ర విజయము ([illegible] ప్రదానము, [illegible] 200 పద్యములకు మించిన ప్రబంధకావ్యము.)

3. బాలచంద్రిక ప్రథమభాగము (4, 5, తరగతుల బాలురకై వ్రాయబడిన నీతికథా రత్నాకరము.)

4. బాలచంద్రిక ద్వితీయభాగము (1, 2, 3 ఫారములకు ఉద్దేశింపబడినది.)

5. చంద్రహాస ([illegible] నాటకము.)

6. అద్భుతస్వప్నము ([illegible] నాటకము.)

7. [illegible] ([illegible] గ్రంథము.)

8. స్వరాజ్యము. (దేశభక్తి [illegible] 64 పద్యముల కృతి)

9. ప్రకీర్ణకములు. ([illegible])

10 కవిగారి [illegible] ప్రథమభాగము ([illegible] పద్యములు గలవు.)

13464